VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక

(Telugu Daily Paper)



ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293



సంపుటి : 02 సంచిక : 96 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజిలు : 08, వెల రూ. 1/- గురువారం - 07 - మే - 2026


## పశ్చిమాసియాలో డ్రోన్ల దాడి.. ముగ్గురు భారతీయులకు గాయాలు



- యూఏఈలోని ఫుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటంపై భారత కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

యూఏఈలోని ఫుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో మిగతా 2లో

## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం: 21 మంది మృతి



- బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఉన్న బాణసంచా మిగతా 2లో

## దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం



- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని అనుకోవడం లేదు

వాషింగ్టన్: పశ్చిమాసియాలో తాత్కాలికంగా నిలిచిపోయిన యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు ఇరాన్ నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనను సమీక్షిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

### అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా

## శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

**యూఏఈపై దాడులను సహించం.. ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం!**

- యూఏఈపై దాడులను సహించం.. ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం!
- ఇకపై బెంగాల్ భయపడాల్సిన అవసరం లేదు
- ఇరాన్ దాడి అమానుషం: ప్రధాని మోదీ
- ఆమోదయోగ్యం కాదు: ప్రధాని మోదీ



మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు పొరుగు దేశాలకు పాకుతున్నాయి. తాజాగా యూఏఈలోని కీలకమైన ఫుజైరా పెట్రోలియం ఇండస్ట్రీస్ జోన్‌పై మిగతా 2లో

### డేటా సెంటర్ పరికరాల తయారీలో

# దేశం అగ్రగామిగా నిలవాలి

## గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీ

- ★ డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం
- ★ క్యారియర్ రాక ఏపీ, చంద్రబాబు గారి విజన్ పట్ల నమ్మకానికి నిదర్శనం
- ★ ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది
- ★ 2027 నాటికి ఏసీల ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే
- ★ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దుతాం
- ★ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం




శ్రీసిటీ: డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను మిగతా..2లో




## విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్.. ప్రతిగా రెండు మంత్రి పదవులు?

- విజయ్ పార్టీ టీవీకేకు మద్దతివ్వాలని కాంగ్రెస్ నిర్ణయం
- ముగిసిన డీఎంకే-కాంగ్రెస్ కూటమి బంధం
- త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నటుడు విజయ్



## హార్టికల్చర్‌పై ప్రత్యేక దృష్టి.. బ్యాంకులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు రుణ ప్రణాళిక విడుదల
- రూ.5.11 లక్షల కోట్లతో స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయ రంగానికి రూ.2.55 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.1.64 లక్షల కోట్లు
- గతేడాదితో పోలిస్తే రుణ ప్రణాళికలో దాదాపు 20 శాతం పెరుగుదల మిగతా..2లో

## సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు: మమతా



బెంగాల్‌లో నైతిక విజయం తమదేనని అంటున్నారు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ. ఓట్లను, సీట్లను చోరీ చేసి బీజేపీ గెలిచిందని విమర్శించారు. అదే సమయంలో తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

కోల్‌కతా: బెంగాల్‌లో నైతిక విజయం తమదేనని అంటున్నారు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ. ఓట్లను, సీట్లను చోరీ చేసి బీజేపీ మిగతా 2లో

### ఎన్నికల సంఘం సాయంతో

## ఫలితాలను తారుమారు చేసింది

**బెంగాల్, అసోంలో బీజేపీ ఎన్నికలను దొంగిలించింది**

- టీఎంసీ ఓటమి.. సొంత పార్టీ నేతలపై రాహుల్ గాంధీ అసహనం
- బెంగాల్‌లో 100 సీట్లు దొంగిలించారన్న మమత వాదనకు మద్దతు
- మధ్యప్రదేశ్, హర్యానా తరహాలోనే ఇక్కడా జరిగిందన్న కాంగ్రెస్ అగ్రనేత
- ప్రజాస్వామ్య సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తోందని ఆందోళన



భారతీయ జనతా పార్టీ (బీజేపీ)పై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికల్లో గెలవలేదని, ఎన్నికల సంఘం మిగతా 2లో

## ప్రభుత్వ సమాధానానికి వాస్తవానికి పొంతన లేదు




- గ్యాస్, పెట్రోల్, డీజిల్ అధిక ధరలు, కొరత వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే 6న సీపీఐ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో కోరారు.
- రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, కొరత లేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

గ్యాస్, పెట్రోల్, డీజిల్ అధిక ధరలు, కొరత వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే 6న సీపీఐ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలను ఆ పార్టీ మిగతా 2లో

### ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణానికి క్యాబినెట్

# ఆమోదం తెలిపింది

**రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి**

**'విద్యుత్తు'పై సీబీఐ దర్యాప్తు**

**పాత భూముల విలువతో హిల్ట్ భూమార్పిడి**

**నిధుల సమీకరణపై చర్చ..**

- ★ ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ల నిర్మాణంపై జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ కోరాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.
- ★ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.
- ★ దీంతోపాటు కాళేశ్వరం బ్యారేజీలపై సీబీఐ విచారణకు పట్టుబట్టాలని, ఈ నెల 26 నుంచి భూముల మార్కెట్ విలువలను సవరించాలని, మదర్ డెయిరీని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని, సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయాలు తీసుకున్నారు.
- ★ ఇక రాష్ట్రవ్యాప్తంగా రెండో పంట కొనుగోలుకు సంబంధించి వరి, మక్కలు పండించిన రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావొద్దని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్క అడుగు కూడా వెనుకడుగు వేయకుండా కొనుగోలు చేస్తుందని చెప్పారు.




ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ల నిర్మాణంపై జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ కోరాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు కాళేశ్వరం బ్యారేజీలపై సీబీఐ విచారణకు పట్టుబట్టాలని, ఈ నెల 26 నుంచి భూముల మార్కెట్ విలువలను సవరించాలని, మదర్ డెయిరీని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని, సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్‌ప్లాంట్లు మిగతా 2లో

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద అరిగోస పడుతున్నా స్పందించరా?



- రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
- కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి స్థానిక సమస్యలపై రైతులతో మాట్లాడారు.
- వడ్ల కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నామని రైతులు వాపోయారు.

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి స్థానిక సమస్యలపై రైతులతో మాట్లాడారు. మిగతా 2లో

## పశ్చిమాసియాలో డ్రోన్ల దాడి..

ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటంపై భారత కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.అమాయక పౌరులను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వీజూగా స్పష్టం చేసింది. ఇటువంటి హింసాత్మక దాడులను తక్షణమే నిలిపివేయాలని ఇరాన్‌ను డిమాండ్ చేసింది. పశ్చిమాసియాలో శాంతిని పునరుద్ధరించడానికి చర్చలు మరియు దౌత్య మార్గాలే సరైనవని, భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపు ఉంటుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు.ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా స్పందించారు. యూఏఈపై జరిగిన దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రపంచ ఇంధన అవసరాలకు హార్ముజ్ జలసంధి అత్యంత కీలకమని, అక్కడ సురక్షితమైన నౌకాయాన మార్గం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అవసరమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సమస్యల పరిష్కారానికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన వంతు సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని హామీ ఇచ్చారు.హార్ముజ్ జలసంధిలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై అగ్రరాజ్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, సౌదీ అరేబియా దేశాలు ఇరాన్‌తో చర్చలు జరపాలని అమెరికాను కోరాయి.

## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం: 21 మంది మృతి

తయారీ కేంద్రంలో సంభవించింది.ఒక్కసారిగా భారీ పేలుడు జరిగి ఈ ఘోర విషాదాన్ని నింపింది. లియుయాంగ్ నగరంలోని గువాండు టౌన్‌షిప్‌లో ఉన్న 'లియుయాంగ్ హువాషెంగ్ ఫైర్‌వర్క్ మాన్యుఫ్యాక్చరింగ్' ప్లాంట్‌లో సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ భీకర పేలుడు ధాటికి ఇప్పటి వరకు 21 మంది మరణించగా, మరో 61 మంది తీవ్రంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక దళాలు, అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించాయి.ఈ ప్రమాద తీవ్రతను గమనించిన చైనా ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలను ముమ్మరం చేసింది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. పేలుడు సంభవించిన ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న రెస్క్యూ టీమ్స్, శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు చర్యలు చేపట్టాయి. బాణాసంచా తయారీలో భద్రతా ప్రమాణాల లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ విషాద ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

## దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం

డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఒకవేళ ఇరాన్ గనక దురుసుగా ప్రవర్తిస్తే ఆ దేశంపై దాడులు మళ్లీ ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఆయన శనివారం ఫ్లోరిడాలోని పామ్ బీచ్ నుంచి మియామీ వెళ్తూ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇరాన్ తప్పుగా ప్రవర్తిస్తే, ఏదైనా చెడు చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. ఇరాన్ పంపిన కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నానని, దానిపై మళ్లీ మీడియాతో మాట్లాడతానని తెలిపారు. ఈ కొత్త ఆఫర్ కూడా తనకు అంతగా నచ్చలేదని పరోక్షంగా సంకేతమిచ్చారు. తర్వాత ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గత 47 ఏళ్లుగా మానవాళిపై పాల్పడిన అకృత్యాలకు ఇరాన్ ఇంకా మూల్యం చెల్లించలేదని ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నూతన ప్రతిపాదన అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని తాను భావించడం లేదన్నారు. ఇరాన్‌కు పెద్ద శిక్ష పడాల్సి ఉందని తేల్చిచెప్పారు. అయితే, పశ్చిమాసియాలో శాంతి సాధన విషయంలో ఇరాన్ కొత్త ప్రతిపాదనలో ఏముందో ఆయన బయటపెట్టలేదు. ఈ ప్రతిపాదనను ఇరాన్ గురువారం అమెరికాకు పంపించినట్లు తెలిసింది. గతంలో ఇరాన్ చేసిన ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించిన విషయం విదితమే. దానిపై తాను సంతృప్తిగా లేనని ఆయన తేల్చిచెప్పారు. నూతన ప్రతిపాదన పట్ల ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ప్రతిస్పందించింది. చర్చల ద్వారా పరిష్కారం కోరుకుంటారా? లేక యుద్ధానికి తిరిగి వెళ్తారా? అనేది అమెరికా ఇష్టమని తేల్చిచెప్పింది.

## ప్రభుత్వ సమాధానానికి వాస్తవానికి పొంతన లేదు

రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, కొరత లేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను రూ. 993 పెంచడంతో రూ.3100కు చేరుకున్నదని, అలాగే డీజిల్, పెట్రోల్ మీద లీటరు రూ.5 గృహావసరాల గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించాయని, దీంతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోదీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడంతో యుద్ధం కంటే ముందు బ్యారెల్ ముడి చమురు ధర 72 డాలర్లు ఉంటే, ఇప్పుడు 126 డాలర్లకు చేరుకున్నదని గుర్తు చేశారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరల వలన హోటల్స్, రెస్టారెంట్లు, చిన్న పెద్ద ఆహార వ్యాపారాల మీద పడుతుందని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినట్లయితే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అన్నారు.అమెరికా- ఇరాన్ యుద్ధం వలన భారతదేశంలో ఎటువంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నారని, పెట్రోల్ బంకుల వద్ద ఎందుకు బోర్డులు తీసిన జనం ఉన్నారనేదానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానానికి వాస్తవానికి పొంతన లేదన్నారు. ఈ తరుణంలో మే 6వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్, ఛార్జీ క్యాన్స్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, గ్రామ/బస్తీ శాఖలలో నిరసన ధర్నాలు చేపట్టాలని కూనంనేని సాంబశివరావు ప్రజలను, పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద అరిగోస పడుతున్నా స్పందించరా?

వడ్ల కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నామని రైతులు వాపోయారు. తాలు, తరుగు పేరుతో బస్తాకు నాలుగైదు కేజీలు దోచుకుంటున్నారని తెలిపారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.రైతులు చస్తున్నా ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయరా? కొనుగోలు కేంద్రాల వద్ద అరిగోస పడుతున్నా స్పందించరా? అని ప్రశ్నించారు. ప్రతి గింజను కేంద్రమే పైసలిస్తుంటే కొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందేమిటో తెలపాలని అన్నారు. వడ్లు కొన్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ కూడా కేంద్రం నిధులు ఇస్తుంది అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు వెళితే మంత్రులు రైతుల కొట్టేటట్లు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశీ పంట పచ్చేదాకా ఓపికన్నా వడ్ల కొనుగోలు పెరిగే ఆస్కారం ఉంది... దేశీకొళ్లనుగ అమ్ముకోకపోవడానికి పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది అన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే.. ఇప్పటిదాకా 15 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద లోకిన్ని ఇప్పదాని కూడా కమీషన్లు దండుకుంటున్న దుర్మార్గులు పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హార్టికల్చర్‌పై ప్రత్యేక దృష్టి.. బ్యాంకులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రాధాన్యత రంగాలకు రుణ పరపతిని పెంచే లక్ష్యంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నాబార్డు రూపొందించిన రుణ ప్రణాళికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిన్న జరిగిన ఈ కార్యక్రమంలో రూ.5,11,491 కోట్లతో కూడిన 'స్టేట్ ఫోకస్ పేపర్'ను ఆయన విడుదల చేశారు. గతేడాది (2025-26) ప్రణాళిక అయిన రూ.4.24 లక్షల కోట్లతో పోలిస్తే ఇది దాదాపు 20 శాతం అధికం కావడం గమనార్హం. ఈ రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ రూ.2.55 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో పంట రుణాల కోసం రూ.1.66 లక్షల కోట్లు కేటాయించారు. అదేవిధంగా, రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు రూ.1.64 లక్షల కోట్లు కేటాయించడం జరిగింది. పశుసంవర్ధక శాఖకు రూ.34,972 కోట్లు, మత్స్య రంగానికి రూ.21,098 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి బ్యాంకులు, నాబార్డు అధికారులు పూర్తి మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఏటా 450 లక్షల మెట్రిక్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యాన పంటల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.5,313 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్, జీఎం కే.వి.ఎస్. ప్రసాద్‌తో పాటు ఎస్ఎల్‌బీసీ, ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్.. ప్రతిగా రెండు మంత్రి పదవులు?

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించి, డీఎంకే-అన్నాడీఎంకే ఆధిపత్యానికి గండికొట్టిన నటుడు విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం'(టీవీకే)కు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. టీవీకేకు మద్దతు ఇచ్చే అధికారాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి (టీఎన్‌సీసీ) అప్పగించినట్లు కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ తెలిపారు. విజయ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో డీఎంకేతో దాని మిత్రపక్షంగా కలుపుకొని పోటీ చేసిన కాంగ్రెస్ పెట్టింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఉన్న 5 సీట్లతో వారి బలం 113కు చేరింది. త్వరలోనే గవర్నర్‌ను కలిసి మద్దతు లేఖను సమర్పించనున్నారు. దీంతో విజయ్ రేపటిలోగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే-కాంగ్రెస్ కూటమి విచ్ఛిన్నమైంది. ఈ పరిణామంపై డీఎంకే తీవ్రంగా స్పందించింది. ఇది 'వెన్నుపోటు' అని డీఎంకే అధికార ప్రతినిధి ఎ. శరవణన్ ఆరోపించారు. తమ మద్దతు లేకుండా కాంగ్రెస్ ఆ ఐదు సీట్లు కూడా గెలిచేది కాదని ఆయన విమర్శించారు.

# ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది

ఏర్పాటు చేయాలనే నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తీర్మానాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణను వేగవంతం చేయాలని సీబీఐని కోరుతూ ప్రభుత్వం తరఫున కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రెండో పంట కొనుగోలుకు సంబంధించి వరి, మక్కలు పండించిన రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావొద్దని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్క అడుగు కూడా వెనుకడుగు వేయకుండా కొనుగోలు చేస్తుందని చెప్పారు. చేతికొచ్చిన పంట కొనుగోలు జరగకపోవడంతో అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయడానికి వీలుగా ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలంలో ఇన్‌చార్జి మంత్రులు రంగంలోకి దిగుతారని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇక రాష్ట్రంలో 2022లో ఫిబ్రవరిలో భూముల విలువలు సవరించారని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోల్చితే భారీగా హెచ్చుతగ్గులు ఉనట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి అన్నారు. దాంతో శాస్త్రీయ నివేదిక ఆధారంగా భూముల విలువలను సవరించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త అర్విండ్ సుబ్రమణ్యన్ సూచనల ప్రకారం ఈ నెల 26లోపు జిల్లా కమిటీల నుంచి వివరాలు తెప్పించుకొని, అదే రోజు నుంచి భూముల విలువలు సవరించాలని నిర్ణయించామన్నారు. ఇక సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ కోసం భూములు సేకరించే క్రమంలో ప్రభుత్వం చెల్లించే ధరలు తక్కువగా ఉన్నాయని రైతులు/భూ యజమానులు విజ్ఞప్తి చేస్తున్నారని, భూముల విలువల సవరణ అనంతరం రైతాంగానికి/భూ యజమానులకు సముచితంగా పరిహారం దక్కుతుందని అన్నారు.ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న పరిశ్రమలను ఔటర్ అవతలికి తరలించి, ఆయా పరిశ్రమలు నిర్వహిస్తున్న భూములను పారిశ్రామికవేత్తలకే కట్టబెట్టడానికి వీలుగా హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ(హిల్ట్-2025) తెచ్చిన విషయం విదితమే. ఈ పాలసీ కింద ఈ నెలాఖరులోపు విలువలో 10 శాతం చెల్లించి, దరఖాస్తు చేసుకుంటే పాత భూముల విలువలతో భూమార్పిడికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 10 శాతం ముందస్తుగా చెల్లించి, మిగిలిన 90 శాతాన్ని మూడు నెలల్లోపు కట్టడానికి ముందుకొస్తే పాత భూముల విలువతో భూమార్పిడికి అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. ఇక రంగారెడ్డి, నల్లగొండ రైతుల నుంచి పాలు సేకరించి, వాటి ఉత్పత్తులను విక్రయించేందుకు ఏర్పాటు చేసిన మదర్ డెయిరీని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ) చేతికి అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ కాకుండా తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో 33/11 కే వీ లేదా ఇతర సబ్‌స్టేషన్ల వద్ద ఉన్న ప్రభుత్వ భూముల్లో మొత్తం 19 చోట్ల కలిపి రూ.66.50 కోట్లతో 20 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి వద్ద బుగ్గవాగు దగ్గర ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)తో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కలిపి క్యూర్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను కోసం వన్‌టైమ్‌సెటిల్మెంట్‌ను అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ మెట్రో వాటర్, సీవరేజీ బోర్డుకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రూ.5,864 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, వీటిలో వడ్డీ, పెనాల్టీలు ఉన్నాయని, వీటిని రద్దు చేసి, వాస్తవికంగా చెల్లించాల్సిన రూ.1686 కోట్లను వాటర్‌బోర్డుకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఐఐటీ, పాలిటెక్నికల్, టీశాట్‌లను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తేవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్‌లో 42 ఎకరాల ప్రభుత్వ భూమిలో అధునాతన కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం భూమిని మార్కెటింగ్ శాఖకు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు.నిధుల సమీకరణపై క్యాబినెట్ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిసింది. వంద రోజుల్లో పింఛనుదారులకు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలు అన్ని చెల్లిస్తామని ప్రకటన చేసిన ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా ఆదాయవనరుల సమీకరణకు ఉన్న అవకాశాలపై చర్చించినట్లు సమాచారం. ఇందులో భాగంగా ఎల్ఆర్ఎస్ పథకానికి 25 శాతం రాయితీ ప్రకటిస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చిన అంశంపై చర్చించినట్లు, పెండింగ్‌లో ఉన్న 14 లక్షల దరఖాస్తులను క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి డిస్కమ్‌లకు చెల్లించాల్సిన రూ.55 వేల కోట్ల విద్యుత్తు బకాయిలకు సంబంధించి సబ్‌కమిటీ చర్చించి నివేదిక ఇవ్వాలని కూడా నిర్ణయించినట్లు తెలిసింది. వీటితోపాటు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లకుగాను కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతుధరపై మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చించి నిర్ణయం తీసుకుని నివేదిక ఇవ్వాలని క్యాబినెట్‌లో నిర్ణయించినట్లు సమాచారం. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో హజ్ యాత్రపై అదనపు భారం పడనుంది. ఇంధన ధరల పెరుగుదల కారణంగా ఇప్పటికే హజ్ కోసం ఎంపికైన వారికి అదనపు ఖర్చు కానుంది. దీంతో ఈ అదనపు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రం నుంచి హజ్‌కు వెళ్తున్న దాదాపు 7వేల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఛత్తీస్‌గఢ్ నుంచి జరిపిన విద్యుత్ కొనుగోళ్లపై కాంగ్రెస్ మొదటినుంచీ ఆరోపణలు చేస్తోంది. దీంతోపాటు కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం, బొగ్గు గనులకు దూరంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించడంపై 2024 మార్చి 14న జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ వేసిన విషయం విదితమే. ఆధునిక సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా కేవలం ఇండియా బుల్ సంస్థకు మేలు చేయడానికే సబ్ క్రిటికల్ టెక్నాలజీతో తయారు చేసిన పరికరాలతో భద్రాద్రి పవర్ ప్లాంట్ కట్టారని పేర్కొన్నట్లు తెలిసింది. ఇక యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం ఏకంగా బొగ్గు గనులకు 200 కిలోమీటర్ల దూరంలో జరిగిందని, వీటన్నింటికీ నాటి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం.

# డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

మొదటి పేజి తరువాయి

ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది. క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి గారి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరాదారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్ లో భాగంగా క్యారియర్ ఏపీని, శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు. ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్ ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. ఈ ప్లాంట్ ద్వారా భారతదేశ హెచ్ వీఏసీ తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. బలమైన లోకల్ సప్లై చైన్ ఏర్పడుతుంది. నెక్స్ట్ జనరేషన్ డేటా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు బలం చేకూరుతుంది. ఈ విధంగా ఎకో సిస్టమ్ నిర్మిస్తాం. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు గారి 2020 విజన్ ను అందరూ విమర్శించారు. ఆయనను సరిగా అర్థం చేసుకోలేదు. చంద్రబాబు గారు దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం. భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు.

# అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

ఇరాన్ చేసిన దాడి ప్రపంచ దేశాలను ఉలిక్కిపడేలా చేసింది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత జరిగిన తొలి భారీ దాడి ఇదే. ఈ దాడిలో ముగ్గురు భారతీయులు గాయపడటంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.సామాన్య పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో యూఏఈకి భారత్ పూర్తి అండగా నిలుస్తుందని ఆయన ప్రకటించారు. దౌత్యం, పరస్పర చర్చల ద్వారానే అన్ని సమస్యలకు శాంతియుత పరిష్కారం లభిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉద్ఘాటించింది. ఇరాన్ తన దాడులను తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ చట్టాలకు లోబడి హార్ముజ్ జలసంధి ద్వారా స్వేచ్ఛా వాణిజ్యానికి సహకరించాలని కోరింది.ఫుజైరాపై ఇరాన్ ప్రయోగించిన 15 క్షిపణులు, నాలుగు డ్రోన్లను తమ వాయు రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నట్లు యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే ఒక డ్రోన్ అక్కడి చమురు కేంద్రంపై పడటంతో మంటలు చెలరేగి, అక్కడ పనిచేస్తున్న ముగ్గురు భారతీయులు గాయపడ్డారు. బ్రిటన్‌కు చెందిన రెండు కార్గో నౌకలు సైతం ఈ దాడుల వల్ల మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. ఈ దాడిపై ఇరాన్ నేరుగా స్పందించకపోయినా.. అమెరికా, యూఏఈలు అకారణంగా బురదలో కూరుకుపోవద్దని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి హెచ్చరించారు.భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పౌరులు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ పక్షాన యూఏఈకి పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్న ప్రధాని, అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు.ప్రాంతీయ శాంతి, గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీని దృష్టిలో ఉంచుకుని ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన, నిరంతరాయమైన నౌకాయానాన్ని నిర్ధారించడం అంతర్జాతీయ ఇంధన భద్రతకు, ప్రాంతీయ స్థిరత్వానికి అత్యంత కీలకమని ఆయన ట్వీట్ చేశారు. భారత పౌరుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూనే, మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనడానికి భారత్ తన మద్దతును ఎల్లప్పుడూ కొనసాగిస్తుందని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై పశ్చిమ బెంగాల్ భయపడాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.ఆ రాష్ట్రంలో ɹవీజ అధికారం కోల్పోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. పశ్చిమ బెంగాల్లో భయాందోళనలకు విముక్తి కలిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ గెలుపు ప్రతీకారం కాదని... ఇది మార్పునకు సంకేతం అంటూ వ్యాఖ్యానించారు.పశ్చిమ బెంగాల్లో తొలిసారి భయానికి బదులు ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు.

# ఎన్నికల సంఘం సాయంతో ఫలితాలను తారుమారు చేసింది

(ఈసీ) సహకారంతో ఫలితాలను దొంగిలించిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ మేరకు సోమవారం తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.పశ్చిమ బెంగాల్‌లో 100కు పైగా సీట్లను బీజేపీ తారుమారు చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ చేసిన ఆరోపణలతో తాము ఏకీభవిస్తున్నామని రాహుల్ స్పష్టం చేశారు. బెంగాల్, అసోంలలో ఎన్నికల ఫలితాలను స్పష్టంగా తారుమారు చేశారని ఆయన పేర్కొన్నారు. ఇది బీజేపీకి తెలిసిన పాత వ్యూహమేనని, గతంలో మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇదే తరహా పద్ధతిని చూశామని అన్నారు."ఎన్నికలను దొంగిలించడం, ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేయడం.. ఇక వాళ్లకు మిగిలిన దారి ఏముంది!" అని రాహుల్ తన పోస్టులో ప్రశ్నించారు. బీజేపీ కేవలం ఎన్నికలనే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వ్యవస్థల విశ్వసనీయతను కూడా దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అస్సాం, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ఎన్నికల కమిషన్ సహకారంతో ప్రజా తీర్పును అపహాస్యం చేసిందని ఆయన ఆరోపించారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నానని, అక్కడ సుమారు 100 కు పైగా స్థానాలను బీజేపీ అక్రమంగా దక్కించుకుందని రాహుల్ ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు.గతంలో మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీ ఇదే తరహా 'ప్లేబుక్'ను అనుసరించి ఎన్నికలను దొంగిలించిందని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, బీజేపీ తన అధికారాన్ని అడ్డదారిలో నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తోందని రాహుల్ ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ చేసిన ఈ ట్వీట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. కేరళ తమిళనాడులో జరిగిన ఎన్నికలు సరైనవి అయినప్పుడు, బీజేపీ గెలిచిన రాష్ట్రాల ఫలితాలపైనే విమర్శలు చేయడంపై రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేస్తున్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తృణమూల్ కాంగ్రెస్ ఓటమిపై సొంత పార్టీలో కొందరు నేతల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.బెంగాల్, అస్సాంలో ప్రజల తీర్పును అపహరించడం అనేది భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే క్రమంలో బీజేపీ వేసిన ఓ పెద్ద అడుగు అని ఇది కేవలం ఒక పార్టీ గెలుపోటములకు సంబంధించిన విషయం కాదన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన తరుణమని ఆయన పేర్కొన్నారు.

# సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు: మమతా

గెలిచిందని విమర్శిం చారు. అదే సమయంలో తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను లోక్‌భవన్‌కు వెళ్లనని, అక్కడకు వెళ్లి రాజీనామా చే యాల్సిన అవసరం కూడా లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తాము ఓడిపోలేదని, బీజేపీ సీట్లు దొంగిలించిన కారణంగానే ఓడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మమతా బెనర్జీ మరోసారి ఆరోపించారు. . తన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న మమతా కోల్‌కతా నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ..' మేము ఎన్నికల్లో ఓడిపోలేదు. 100 సీట్లను బిజెపి దొంగిలించింది. ఇది బీజేపీ విక్టరీ కాదు.. లూటీ. బెంగాల్ ఎన్నికల్లో ఈసీ విలన్. ప్రతిపక్ష నేతలు వేధించడం బిజెపికి అలవాటు. మా నాయకులపై వేధింపులు మొదలయ్యాయి. ఇండియా బ్లాక్ కోసం మరింత గట్టిగా పని చేస్తా. ఈసీ బీజేపీ ఏజెంట్‌గా పనిచేసింది. ఎన్నికలకు రెండురోజుల ముందే టీఎంసీ నేతల్ని అరెస్ట్ చేశారు. బెంగాల్‌లో మాది ఓటమి కాదు. బీజేపీ చోరీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం మా పాలిట విలన్. మేం విలన్లపై పోరాటం చేశాం. కౌంటింగ్ సెంటర్లలో మా ఏజెంట్లను అనుమతించలేదు. ɹ×= ప్రక్రియలో మోదీ, అమిత్ షా తలదూర్చారు. బీజేపీ ఓట్ల చోరీపై పోరాడుతాం. సీఆర్పీఎఫ్ బలగాలు మా పాలిట గూండాల్లా మారాయి. బీజేపీకి ప్రతిపక్ష నేతల్ని టార్గెట్ చేయడం అలవాటే. మాకు ఇండియా బ్లాక్ మద్దతు ఉంది' అని స్పష్టం చేశారు. కాగా, నిన్న(సోమవారం) వెలువడిన బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. 200పైగా సీట్లు గెలుచుకుని చరిత్ర సృష్టించింది. బీజేపీ ప్రభంజనంతో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 100 సీట్ల మార్కును కూడా దాటలేకపోయింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయి. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భబానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ(మీఖుఏఖు దీఖుఅవతీయవవ) అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు. అయితే కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు కూడా దీదీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వలేదన్నారు.భబానీపూర్‌లో కౌంటింగ్ ప్రక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు.16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు.

## చింతలదేవి జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేకక్షన్ ప్లాన్ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి



కావలి, మే 6 :చింతలదేవి జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేక౯ాక్షన్ ప్లాన్ : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కావలిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కొండాపురం మండలంలోని చింతలదేవి జాతీయ కామధేను పశుగణాభివృద్ధి సంస్థ అభివృద్ధిపై కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌తో కలిసి పశు సంవర్ధక శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బ్రీడింగ్ సెంటర్ ప్రస్తుత స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రి ఆనంకు వివరించిన పశు సంవర్ధక శాఖ ఇన్చార్జి జాయింట్ డైరెక్టర్? మౌలిక వసతులు పనుల పురోగతి కోసం రాష్ట్ర౼ూూ×ణజ మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల రావు మరియు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, రూరల్ వాటర్ సప్లై అధికారులతో మంత్రి ఆనం టెలికాన్ఫరెన్స్ మంత్రి ఆనం కామెంట్స్ : చింతలదేవి పశుగణాభివృద్ధి కేంద్రాన్ని జాతీయస్థాయిలో ఆదర్శ క్షేత్రంగా తయారు చేస్తాం : ఆనం 2500 ఎకరాల్లో గల ఈ క్షేత్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి మేలు జాతి పశుసంపదను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాంప్రస్తుతం 19 రకాల జాతుల పశువులు (గోవులు, ఎద్దులు) ఈ క్షేత్రంలో సంరక్షణలో ఉన్నాయి..వీటిని కాపాడుకుంటూ దేశీయ పశు జాతుల సంరక్షణ, అభివృద్ధి,పాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు,ఉన్నత జన్యు లక్షణాల అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటాం బ్రీడింగ్ సెంటర్ కు నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారిస్తాం జాతీయస్థాయిలో ఈ బ్రీడింగ్ సెంటర్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది త్వరలోనే ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఈ క్షేత్రం అభివృద్ధికి నిర్ణయం తీసుకుంటాం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## పాలిటెక్నిక్ ఫలితాల్లో "శ్రీ శివాని "విద్యార్థుల ప్రతిభ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్



పాలిసెట్ 2026 ఫలితాల్లో గూడూరు పట్టణంలోని శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో స్టేట్ ర్యాంకులు సాధించడంతో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు 120 మార్కులకు గాను బి.వసంత కుమార్ 108 మార్కులు, కే వెంకట లోకేష్ 101 మార్కులు, డి వెంకట హర్షవర్ధన్ 89 మార్కులు, బి కావ్య 70 మార్కులు మరియు మొత్తం 23 మంది విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అలాగే గత 17 సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తూ గూడూరుకే గర్వ కారణంగా మా విద్యార్థులు నిలవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 25 ఏళ్ల తర్వాత ఒక్కటైన స్నేహబంధం.. గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు

- పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నెల్లూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ : పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పాతికేళ్ల క్రితం (1999-2000 విద్యా సంవత్సరం) పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు "రజతోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళనం" పేరుతో ఒక్కచోట చేరారు. ఈ అపురూప కలయికతో పాఠశాల ప్రాంగణం భావోద్వేగభరిత దృశ్యాలకు వేదికైంది.ఈ సందర్భంగా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు వేదికపైకి సాదరంగా ఆహ్వానించి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. తమ ఉన్నతికి కారణమైన గురువుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. గురువులు కూడా తమ పాత విద్యార్థులను పేరుపేరునా పలకరించి, వారి ప్రస్తుత ఉన్నత స్థానాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం పూర్వ విద్యార్థులందరూ తమ పాఠశాల నాటి మధుర స్మృతులను, అల్లరి చేష్టలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, తమ కుటుంబ, వృత్తిపరమైన వివరాలను పంచుకున్నారు. పాతికేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ, "25 ఏళ్ల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకుని, ఇంత ఘనంగా సత్కరించడం మా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. మా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడటం మాకు గర్వకారణం" అని అన్నారు.ఈ అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, నాటి ఉపాధ్యాయులు, ప్రస్తుత పాఠశాల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ నగరం ఎస్.ఐ.డి.సి.యు.ఎల్



నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ నగరం ఎస్.ఐ.డి.సి.యు.ఎల్ ప్రాంతంలోని స్పర్శ్ సి.సి.టి.వి కెమెరాల తయారీ కేంద్రాన్ని ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రహంతు జానీ తో కలిసి బుధవారం సందర్శించారు..

## నెల్లూరు జిల్లా ప్రగతి సేవా సంస్థ,



నెల్లూరు జిల్లా ప్రగతి సేవా సంస్థ,గూడూరు ఆధ్వర్యంలో 0604.2026 వ తేదిన సోమవారం ఉదయం 10 గంటలకు గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేద ప్రజలందరూ వైద్య నారాయణుడిగా భావిస్తున్న "డాక్టర్ సి.ఆర్.రెడ్డి గారి పేరు మీద "ణతీ జ.= రెడ్డి ఆరోగ్య సంజీవని" అనే కార్యక్రమం ద్వారా పేద ప్రజలు డాక్టర్ దేవుళ్ళుగా పిలవబడే ణతీ.జనార్దన్ రెడ్డి గారు ణతీ. రోహిణి గార్ల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ౼ూ×ణూ వ్యాధి బాధితులు అయిన 30 మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ లైఫ్ టైం ప్రాజెక్ట్ లో భాగంగా ప్రతి నెల క్రమం తప్పకుండా మొదటి వారంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నమని ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ జనార్దన్ రెడ్డి రోహిణి మేడం గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి గారు ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ప్రగతి కుటుంబ సభ్యులు వాకటి రామ్మోహన్రావు, మాములూరు రాదయ్య వాచ్ షాప్ రాము, శ్యామ్, పిడి కరిముల్లా రాజశేఖర్ రెడ్డి గోల్డ్ షాప్ మల్లీ , కృష్ణారెడ్డి, వెంకట్రావు విజయ్, నాగేంద్ర హాస్పిటల్స్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.



# జలధార కార్యక్రమంపై ప్రత్యేక కథనం జిల్లాలో వేగంగా జలధార పనులు

### చెరువులు, కాలువల మరమ్మతులతో పంటలకు సాఫీగా సాగునీరు

### భూగర్భజలాలు పెంచడమే లక్ష్యంగా ముమ్మరంగా మట్టిపనులు



నెల్లూరు, మే 6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధార" కార్యక్రమం కింద నెల్లూరు జిల్లాలో చెరువులు, కాలువలు, చెక్‌డ్యాంల మరమ్మతులు, భూగర్భజలాలు పెంచేందుకు అవసరమైన మట్టి పనుల పునరుద్ధరణ వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచి ప్రకృతి ప్రసాదించిన ప్రతి నీటిబొట్టును భద్రపరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర చర్యలు చేపడుతున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,777 పనులకు ఆమోదం



లభించగా, వాటిలో 1,246 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఈ పనుల కోసం సుమారు 58.05 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నీటివనరులను భద్రపరచుకునేందుకు గ్రామాల్లో చేపట్టిన ప్రతి పనిని కూడా 100రోజుల ప్రత్యేక కార్యాచరణతో పూర్తి చేసేందుకు జిల్లా నీటి యాజమన్యసంస్థ, పంచాయతీ అధికారులు స్థానిక రైతాంగాం సమన్వయంతో పనిచేస్తున్నారు. గతనెల 6వ తేదీన జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో జలధార పనులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించగా, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రైతులతో కలిసి ప్రారంభించారు. జలధార కార్యక్రమంలో పూర్తిగా స్థానిక రైతాంగాన్ని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో గ్రామాల్లో మట్టిపనులను కూడా స్థానిక రైతాంగానికి కేటాయించి వారి సూచనల మేరకు పనులు చేపడుతుండడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న జలధార పనుల్లో విభాగాల వారీగా చూస్తే కాలువల అభివృద్ధి పనులు అధికంగా ఉండగా, 1,267 పనుల్లో 889 పనులు కొనసాగుతున్నాయి. చెరువులు, సాంప్రదాయ నీటి వనరులకు సంబంధించి 430 పనుల్లో 287 పనులు ప్రగతిలో ఉన్నాయి. నీటి సంరక్షణకు సంబంధించిన 70 పనుల్లో 63 పనులు అమలవుతుండగా, ఫారం పాండ్లు, ఫిష్ పాండ్ల పునరుద్ధరణ పనులు కూడా చేపడుతున్నారు. ఈ పనుల ద్వారా చెరువుల పూడిక తొలగింపు, కాలువల శుభ్రపరచడం, నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణ జరుగుతోంది. ఈ పనులన్నీ పూర్తయితే వర్షపు నీరు నిల్వ అయ్యే సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతోంది. చెరువుల నుంచి తీసిన పూడికను పొలాల్లో వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుండగా, రైతులకు నీటి లభ్యత మెరుగుపడి పంటల స్థిరత్వం పెరుగుతోంది. జలధార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులు బలోపేతం అవుతుండటంతో జిల్లాలో వ్యవసాయ రంగానికి దీర్ఘకాలికంగా లాభాలు చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడమే జలధార లక్ష్యం : కలెక్టర్"జలధార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులను పునరుద్ధరించడం మాత్రమే కాకుండా, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించేలా పనులు చేపడుతున్నాం. అన్ని పనులను సమయానికి పూర్తి చేసి, ప్రతి గ్రామంలో లభ్యమయ్యే ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడం... నీటి భద్రత కల్పించడమే లక్ష్యం" అని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. జిల్లాలో జలదార పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, రాబోయే కాలంలో నీటి వనరుల స్థిరీకరణతో పాటు వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.లబ్ధిదారుల అభిప్రాయాలుజలధార పనులతో పంటలకు మేలువెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీనా పేరు శ్రీ వెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీ. నాగలివరం కల్చుట్టు కాంట్రాసేనయ్య కాలువలో ఉపాధి హామీ పథకం మరియు జలహారతి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనుల వల్ల పంట పొలాలకు, చెరువులకు నీరు సక్రమంగా చేరుతోంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా జరుగుతున్నాయి. ఈ పనుల ద్వారా పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతున్నాయి. ఇందుకు సంబంధిత అధికారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి

మల్లిక, డీసిపల్లి గ్రామం నా పేరు మల్లిక. మాది డీసిపల్లి గ్రామం, మర్రిపాడు మండలం, నెల్లూరు జిల్లా. మాది మెట్ట ప్రాంతం. ఎటువంటి నీటి వసతి లేదు. గ్రామానికి జలధార పథకం కింద పూడికతీత, చెక్ డ్యాం పనులు, ఇతర పనులు మంజూరు



అయ్యాయి. ఇవి మాకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. వర్షపు నీటిని చెరువుల్లో, కాలువల్లో భద్రపరచుకునేందుకు ఈ పథకం ద్వారా పూడికతీత పనులు జరుగుతున్నాయి. దీంతో మా ప్రాంతంలో భూగర్భ జలాలు బాగా పెరిగి నీటి కొరత తగ్గుతుంది. ఈ అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ కు మా గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

# ప్రభుత్వం పై ప్రత్యక్ష పోరాటం.. విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా విజయవంతం

విజయవాడ.. మే 6/..(విజ్ఞాన్ ప్రతినిది ) : పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను ప్రభుత్వం.. నమ్మించి వారి గొంతు కోసిందని.. ధ్వజమెత్తిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుతీవ్రంగా విమర్శలు గుపించారు.. బుధవారం విజయవాడ ధర్న చౌక్ లో ఆందోళన చేపట్టారు... ఈ సందర్భంగా ఎమ్మెల్సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు చేస్తున్న.. అన్యాయానికి తగిన బుద్ధి చెప్పే రోజు వచ్చిందని ఘాటుగా హెచ్చరించారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ఉద్యోగ ఉపాధ్యాయులకు..కనీసం ఒక మేలు కూడా చేయలేదని మండి పడ్డారు.. పి ఆర్ సి, ఐ ఆర్, డీ ఏ బకాయిల గురించిఉద్యోగులు అడుగుతుంటే..ప్రభుత్వం నోరు మెదపకుండా ఉద్యోగుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిఅన్నారు...పిఆర్సి గడువు








ముగిసి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఈరోజుటికి ప్రభుత్వం పిఆర్సి కమిషన్ వేయకపోవడంబాధాకరమన్నారు. ఇప్పటికే నాలుగు డి ఏ లు పెండింగ్లో ఉండగా..ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కేవలం ఒక్క డి ఏ మాత్రమే ఇచ్చి.. ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.పెరుగుతున్న నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకొని.. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి డిఏ ప్రకటించాల్సి ఉండగా..ఈ రోజు నాలుగు డిఏలను పెండింగ్లో పెట్టి కేవలం ఒక్క డి ఏ మాత్రమే ఇచ్చి.. ఉద్యోగులను పండగ చేసుకోండి అని చెప్పడం.. ఉద్యోగ ఉపాధ్యాయులను వంచించడమేనన్నారు.ఇక ఆర్థిక బకాయిల విషయానికొస్తే.. పాతబకాయలు చెల్లించకపోగా.. కొత్త బకాయలు మొత్తం కలిపి 35 వేల కోట్లురూపాయలు పేరుకుపోయి ఉన్నాయని అన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల చేస్తున్న పోరాటాన్ని గుర్తించి గత ప్రభుత్వంలో.. వారిని రెగ్యులర్ చేయడానికి.. ప్రభుత్వం జీవో తీసుకువచ్చి.. అన్ని అనుమతులు తీసుకుంటే. ఈరోజు ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా వారందరినీ నడిరోడ్డు మీద నిలబెట్టిన పరిస్థితిని అందరూ చూస్తున్నామన్నారులి అలాగే గత ప్రభుత్వంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆప్కాస్ వ్యవస్థను తీసుకువచ్చి.. ప్రతి నెల వారు ఒకటో తారీకునే వేతనాలు అందుకొని సగర్వంగా జీవించే విధానాన్ని తీసుకొస్తే..కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను పక్కన పెట్టి.. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు.. ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ..ప్రభుత్వం ఎప్పుడు ఉద్యోగం నుంచి ..తొలగిస్తుందా అన్న మీమాంస పరిస్థితుల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కాలం వెలదీస్తున్నారని అన్నారు. కేజీబీవీ, గురుకుల విద్యాలయాలు ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో వేదనకు గురవుతున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నో హామీలిచ్చి.. వాటిని అమలు చేయకుండా.. ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ క్రమంలో ఈరోజు వైస్సార్సీపీ టీచర్స్ అసోసియేషన్ ముందుకొచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు అండగా మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు..




## నారా లోకేష్ సమర్ధ నాయకత్వంలో భవిష్యత్తు టీడీపీ మరింత బలోపేతమవుతుంది తేదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ఉయ్యూరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ మరియు ఉయ్యూరు టీడీపీ నాయకులు ఉండవల్లిలోని లోకేష్ నివాసగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాజేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.లోకేష్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారని,రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లోకేష్ కి చంద్రబాబు ఏ బాధ్యతలు అప్పజెప్పినా.సమర్ధవంతంగా పనిచేసి తననితాను.నిరూపించుకున్నారని పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు గా ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని స్థాయిలో బలోపేతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు వానపల్లి లక్ష్మి,వానపల్లి ముత్యాలు, బిర్రు ప్రతాప రెడ్డి టీడీపీ నేతలు మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లాబాబు, బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జంపాన తేజ, హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరంకి సాయి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.. ఫోటో లోకేష్ని కలిసిన రాజేంద్రప్రసాద్ తదితరులు

## పాటో- ఎన్సీసీ క్యాడెట్లకు ఎన్డీఆర్ఎఫ్ బృందాల అవగాహన కల్పి స్తున్న కెప్టెన్ కేవీ శ్రీనివాస్

ఎన్సీసీతో ధైర్యసాహసాలు, క్రమశిక్షణ



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు, ఎన్సీసీ శిక్షణ విద్యార్థులకు అమూల్యమైన వరమని, దీనిల్ల క్రమశిక్షణతో పాటు ధైర్య సాహసాలు అలవడతాయని 8వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ కేవీ శ్రీనివాస్ అన్నారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న ఎన్సీసీ క్యాడెట్లకు వార్షిక శిక్షణ శిబిరంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎన్డీఆర్ఎప్ బృందాలు విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ విధానాలు, వరదలు, భూకంపాల సమయంలో చేట్టాల్సిన సహాయక చర్య లు, ప్రధమ చికిత్స తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ఎన్ గోపాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రసూల్, అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై డాక్టర్ గోపీచంద్, సైబర్ భద్రతపై సీఐ టీవీవీ రామారావు అవగాహన కల్పించారు. ఏఓ లెఫ్టినెంట్ సూరజ్ సింగ్, 8వ నావెల్ కమాండింగ్ ఆఫీసర్ సుజిత్ కుమార్ కెరీ యర్ గైడెన్స్ విద్యార్థులకు పలు విషయాలు తెలియచేశారు. జాన్సన్, సూరజ్, రోషన్ ప్రభాత్, హారిక తదితర అధికారులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి వర్సిటీ పరిధిలో మే 06 నుంచి ప్రారంభమైన పి జి మరియు ప్రొఫెషనల్ కోర్సు పరీక్షలు



నెల్లూరు, మే 06: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్యూ) అనుబంధ కళాశాలల పరిధిలో పి జి మరియు ప్రొఫెషనల్ కోర్సుల నల్గవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొనసాగుతున్న సెమిస్టర్ పరీక్షలప్రస్తుతం జరుగుతున్న ఈ పరీక్షల్లో భాగంగా:ఉదయం జరిగిన 4వ సెమిస్టర్ పి జి మరియు ప్రొఫెషనల్ కోర్స్ పరీక్షలకు మొత్తం 172 విద్యార్థులు కాగా 155 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరు అయినారు. ఎ. =. ×. ౫. ౫ నందు ఒక విద్యార్థి డీబార్ అయినారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఇప్పటికే కల్పించామని, మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని వారు తెలిపారు.

### ఉసపల్లి గ్రామ గిరిజనులకు ప్రభుత్వ భూములు పంచి ఆదుకోవాలని
### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు ఆర్డీవో గారికి వినతి...



పొదలకూరు మండలం ఉసపల్లి గ్రామంలో దాదాపు 40 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారికి ఎటువంటి జీవితం జీవన ఆధారం లేదని రోజు కూలికి పోతేనే జరుగు బాటు జరిగే విధంగా ఉన్నారని వారికి ఆ గ్రామంలో ఉన్న మేత పోరంబోకు భూములను సర్వే నెంబర్ 64 లో ఉన్న భూములను పంచి ప్రభుత్వం ఆదుకోవాలని నెల్లూరు ఆర్డీవో గారికి ఆ గ్రామ గిరిజనులతో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలా మోహన్ నంది పోగు రమణయ్య లు మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటికి గిరిజనులకు సెంటు భూమి లేదంటే ప్రభుత్వ పాలకులు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని ఆ గ్రామంలో అన్ని ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ వారికి ఇచ్చే దానికి పాలకులకు గాని ప్రభుత్వాలకు గాని అధికారులు కానీ మనసు రావడంలేదని దీనిపైన తక్షణం విచారణ జరిపి ఆ భూములను గిరిజన కుటుంబాలకు పంచి వారికి జీవనాధారం చూపించాలని నెల్లూరు ఆర్టీవో గారిని కోరడం జరిగిందని తెలిపారు అదేవిధంగా నోరు లేని గిరిజనులకు న్యాయం చేసే విధంగా అధికారులు కూడా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు దీనిపై స్పందించిన ఆర్టీవో గారు విచారించి కచ్చితంగా న్యాయం చేసే విధంగా ప్రభుత్వపరంగా సహాయం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ గూడూరు పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ కుడుముల రమణయ్య మరియు 40 మంది గిరిజనులు పాల్గొన్నారు..

## రోడ్డుపక్క చెత్త కుప్పలు ఉంటే చర్యలు తప్పవు




విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ఉయ్యూరు ం గ్రామాల్లో రోడ్ల పక్కన చెత్త కుప్పలు పశువుల కంపోస్ట్ ఆక్రమణలు తదితరాలు ఉంటే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జివిస్వి శేషగిరిరావు హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని మండలంలోని కడవకల్లు గ్రామంలో బుధవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బుధవారం వారం మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ పదం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కడవకొల్లులో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండే పెంటపోవులను ఆక్రమణలను తొలగించారు. తిరిగి తిరిగి రోడ్ల పక్కన ఇలాంటి చర్యలు పాల్పడకుండా పంచాయతీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో స్వచ్ఛ పదం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శేషగిరిరావు

## ముదునూరులో 11 నుంచి భూ రీ సర్వే

విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి , ఉయ్యూరు మండలంలోని ముదునూరు గ్రామంలో ఈ నెల 11వ తేదీ నుండి భూముల రీ సర్వే ప్రారంభించ నున్నట్లు ఉయ్యూరు మండల తాసిల్దార్ కే సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముదునూరు గ్రామంలో ఈనెల 11వ తేదీ నుండి వ్యవసాయ భూముల రీ సర్వే జరుపబడినని రైతులకు తెలియజేయుటకు గ్రామసభ నిర్వహించడం జరిగిందని,రైతులు వారి అనుభవంలో ఉన్న విస్తీర్ణములను కొలిచి నిర్ధారించుకొని వారి పేరులను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించు కోవాలని సూచించారు.రీ సర్వే సమయంలో రైతులకు నిర్దేశించిన తేదీన వారి భూముల వద్ద అందుబాటులో ఉండి వారి సరిహద్దులను నిర్ధారించుకొన వలసిందిగా కోరారు. సర్వే సమయంలో వారికి సంబంధించిన భూ రికార్డులను మరియు ఆధార్ కార్డును అందుబాటులో ఉంచుకొన వలసిందిగా తెలిపారు.

## ఒక నెల -ఒక గ్రామం- నాలుగు పర్యటనలు

విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతిని , ఉయ్యూరు : రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేక కార్యక్రమం ఒక నెల ఒక గ్రామం గురువారం నుంచి ప్రారంభం కానున్నదని మండల తాసిల్దార్ కే సురేష్ కుమార్ తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈనెల నుంచి ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమం ద్వారా ఆ గ్రామంలో ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారని చెప్పారు . ఈ కార్యక్రమంలో నెలకు ఒక గ్రామం ను సెలెక్ట్ చేసుకుని ఆ నెలలో నాలుగు గురువారములు తాసిల్దారు తో సహా ఇతర సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించవలసి ఉన్నదని. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ముదునూరు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ముదునూరు గ్రామ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకొనవల్సిందిగా విజ్ఞప్తి చేశారు

### ఘనంగా "తెలుగుదేశం మహానాడు" భూమిపూజ కార్యక్రమం..!



కొడవలూరు మే 6న ం కొడవలూరు మండలం, రేగడిచెలిక వద్ద గల ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకముగా నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి బుధవారం ఉదయం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గారు,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారితో పాటు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్నారు. మే 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే





మాట్లాడుతూ, అన్న నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి నెల్లూరు జిల్లాలో తొలిసారిగా మహానాడు నిర్వహించే అవకాశం రావడం గర్వకారణమని తెలిపారు. ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మహానాడుకు భారీగా తరలివచ్చే కార్యకర్తల కోసం సభా ప్రాంగణం, వసతి, భోజనం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు అన్ని విధాలుగా సన్నాహాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు పాల్గొని మహానాడును విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గతెలిపారు.

# మహానాడు--2026 బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

### మూడు దశల్లో సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి: గుంటూరు రేంజ్ ఐజీపీ

### ఇఫ్కో కిసాన్ సెజ్ నందు వేదిక పరిశీలన ‍ౚ ప్రణాళిక సమీక్ష

ఈ నెల 27, 28, 29 తేదీలలో నిర్వహించబడనున్న మహానాడు--2026 కార్యక్రమాన్ని పురస్కరించుకుని గుంటూరు రేంజ్ ఐజీపీ గారు కిసాన్ సెజ్ ప్రాంగణంలోని వేదిక ప్రాంతాన్ని



సందర్శించారు. ఈ సందర్భంగా వేదిక ప్రధాన పాయింట్లు, పార్కింగ్ జోన్లు, హైవే పబ్లిక్ అప్రోచ్ పాయింట్లు, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లను పరిశీలించారు. అనంతరం ఇఫ్కో అడ్మిన్ బిల్డింగ్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఐఈ. అజిత వేజెండ్ల గారు 3 లక్షలు పై బడి పబ్లిక్ మరియు సుమారు 10 వేల వాహనాలు



రానున్న ఈ మహానాడు -2026 గురించి సౌత్ కోస్టల్ జోన్ గుంటూరు రేంజ్ ×౹ూ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ గారికి ప్రధాన వేదిక ప్లాన్, పార్కింగ్ జోన్ల విభజన, ట్రాఫిక్ అప్రోచ్ పాయింట్లు, డైవర్షన్ రూట్లపై ౣూ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.బందోబస్తు అమలు మూడు దశల్లో సమగ్ర చర్యలుఈ సందర్భంగా రేంజ్ ఐజీపీ గారు మాట్లాడుతూ, "మహానాడు--2026 బందోబస్తు ఏర్పాట్లు మూడు దశల్లో (ఫేజీలలో) సమగ్రంగా అమలు చేయాలి. మొదటి దశలోనే సెక్టర్ వారీగా బాధ్యతలు కేటాయించి, అదే అధికారులు తరువాతి దశల్లో కూడా కొనసాగుతూ అదనపు బలగాలను సమర్థంగా నడిపించాలి" అని ఆదేశించారుౣజ= కంట్రోల్ రూమ్‌ను కేంద్రీకృతంగా వినియోగిస్తూ సీసీటీవీ పర్యవేక్షణ,లైవ్ డ్రోన్ సర్వేలెన్స్ కవరేజ్, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా అన్ని సెక్టర్ల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను సిద్ధం చేయాలని సూచించారు.అలాగే వేదిక ఉత్తర, దక్షిణ వైపుల పార్కింగ్ జోన్స్ హైవే కుడి, వెడమ వైపుల పార్కింగ్ ఏర్పాటు, ప్రజలు వేదికకు చేరుకునే అప్రోచ్ రోడ్లపై తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. ఉత్తర, దక్షిణ దిశల నుంచి వచ్చే వాహనాల హోల్డింగ్ పాయింట్లు, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లపై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.సమన్వయం, సదుపాయాలు ప్రత్యేక సూచనలురేంజ్ ఐజీపీ గారు కంటిజెన్సీ మరియు బ్యాకప్ ప్లాన్లు సిద్ధంగా ఉంచాలని, జిల్లా మరియు రేంజ్ కార్యాలయాల మధ్య సమన్వయం పటిష్టంగా కొనసాగించాలని, ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ మరియు మీడియా మేనేజ్‌మెంట్ అంశాలను సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ముందస్తు చర్యలలో భాగంగా డ్యూటీకి నియమించబడే అధికారులకు తగిన వసతి, భోజన మరియు ఇతర సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సూచించారు.అదేవిధంగా రెండో మరియు తుది దశల్లో బందోబస్తును మరింత కట్టుదిట్టంగా అమలు చేసి, ప్రజల రాకపోకలను సమర్థంగా నియంత్రించాలని, జాతీయ రహదారులపై హెవీ వాహనాల హోల్డింగ్ పాయింట్లు మరియు ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లను ముందుగానే నిర్ణయించి ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఐఈ. అజిత వేజెండ్ల ౹ూౣ గారితో పాటు అడిషనల్ ౣూ (అడ్మిన్) శ్రీమతి జష్ర. సౌజన్య, టౌన్ ౼ూౣ శ్రీమతి దీక్ష ౹ూౣ, ౣదీ ఙూౣ శ్రీ ధీరజ్, నెల్లూరు రూరల్ ఙూౣ శ్రీ ఘట్టమనేని శ్రీనివాస రావు, కావలి ఙూౣ శ్రీ ఎం రమణ కుమార్, ఇతర ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతలచే వెండి గంధపు గిన్నె సమర్పణ



జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో భక్తి భావంతో దాతలు నెల్లూరు రాజా మల్లికార్జున రావు దివ్య దంపతులు వెండి గంధపు గిన్నెను దేవస్థానం కార్యనిర్వహణాధికారిఅర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, వారి కుటుంబాలకు స్వామి వారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి గంధపు గిన్నెను స్వామి వారి సేవలో వినియోగానికి అంకితం చేశారు. దాతలు స్వామి వారి అనుగ్రహం కోసం ఈ గిన్నెను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం తరపున దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భక్తులు ఇలాగే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా



జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాల ఏర్పాట్లలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలలో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడినవి.భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో ఆలయ ప్రధాన మహాద్వారం, ముఖ మండపం, ప్రాంగణం, భక్తుల రాకపోకల మార్గాలు మరియు విద్యుత్ అలంకరణ ప్రాంతాలను శ్రీ వారి సేవకులు-నెల్లూరు వారి బృందం, మహిళా సిబ్బంది, సేవాదారులు ప్రత్యేకంగా శుభ్రపరిచారు. పైకప్పులు, స్తంభాలు మరియు ఎత్తైన ప్రాంతాలను కూడా ప్రత్యేక పరికరాలతో పరిశుభ్రం చేయడం జరిగింది.భక్తులకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు పవిత్రమైన దర్శన వాతావరణం కల్పించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపడుతోందని అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల కాలమంతా ప్రతిరోజూ పరిశుభ్రత కార్యక్రమాలు కొనసాగించబడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, ఆలయ పవిత్రత పరిరక్షణలో భక్తుల సహకారం ఎంతో అవసరమని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని, పరిశుభ్రత నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు "స్వచ్ఛ ఆలయం -- దివ్య దర్శనం" అనే సంకల్పంతో దేవస్థానం సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి

## ఎన్సీసీ క్యాడెట్లకు ఎన్డీఆర్ఎఫ్ బృందాల అవగాహన కల్పి స్తున్న కెప్టెన్ కేవీ శ్రీనివాస్) ఎన్సీసీతో ధైర్యసాహసాలు, క్రమశిక్షణ



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు, : ఎన్సీసీ శిక్షణ విద్యార్థులకు అమూల్యమైన వరమని, దీనిల్ల క్రమశిక్షణతో పాటు ధైర్య సాహసాలు అలవడతాయని 8వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ కేవీ శ్రీనివాస్ అన్నారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న ఎన్సీసీ క్యాడెట్లకు వార్షిక శిక్షణ శిబిరంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎన్డీఆర్ఎప్ బృందాలు విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ విధానాలు, వరదలు, భూకంపాల సమయంలో చేట్టాల్సిన సహాయక చర్య లు, ప్రథమ చికిత్స తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ఎన్ గోపాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రసూల్, అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై డాక్టర్ గోపీచంద్, సైబర్ భద్రతపై సీఐ టీవీవీ రామారావు అవగాహన కల్పించారు. ఏఓ లెఫ్టినెంట్ సూరజ్ సింగ్, 8వ నావెల్ కమాండింగ్ ఆఫీసర్ సుజిత్ కుమార్ కెరీ యర్ గైడెన్స్ విద్యార్థులకు పలు విషయాలు తెలియచేశారు. జాన్సన్, సూరజ్, రోషన్ ప్రభాత్, హారిక తదితర అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు ప్రగతిపై మంత్రి నారాయణ స్పెషల్ ఫోకస్ 10 కోట్లతో కపాటిపాళెంలో డ్రైన్ల ఆధునీకరణ .

### ఆరు నెలల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి





సంగం బ్యారేజీ నుంచి ఇంటింటికీ మంచినీరు - జూలై నాటికి లక్ష్యం పూర్తి - మంత్రి నారాయణ.ఒక్క రూపాయికే డ్రైనేజీ కనెక్షన్..దోమలు లేని నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం.నెల్లూరు నగర అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా 51వ డివిజన్ కపాటిపాళెంలో పర్యటించి వీధి వీధి తిరుగుతూ డ్రైన్లను,ఇంటింటికీ ఉన్న మంచినీటి కుళాయిలను స్వయంగా పరిశీలించారు. డ్రైన్ల ఆధునీకరణ కోసం 10 కోట్ల రూపాయలు కేటాయించడంతో స్థానిక ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో సామాన్యుడిలా రోడ్డు పక్కన ఉన్న మహిళ టిఫిన్ సెంటర్లో వడలు తిని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,550 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.ఇప్పుడు మరో కోట్ల రూపాయలతో మళ్ళీ ప్రారంభించామని తెలిపారు. ఆరు నెలల్లో ఈ పనులు పూర్తి చేస్తామన్నారు.జూలై కల్లా అమృత్ స్కీమ్ ద్వారా సంగం బ్యారేజీ నుండి ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కేవలం ఒక్క రూపాయికే డ్రైనేజీ కనెక్షన్ ఇస్తున్నామని, ప్రజల సహకారంతో నెల్లూరును దోమలు లేని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత అశోక్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, మాజీ కార్పొరేటర్ దార జయ రాజు ,క్లస్టర్ మిదురి ప్రశాంత్ ,?కో-క్లస్టర్ ఇక్బాల్,కమటం ప్రశాంత్ ,?ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కుంద బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ ?కుమార్ .,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్,అశోక్ ,స్థానిక టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మహానాడు పనులకు ఘనంగా భూమి పూజ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన సింహపురి నేతలు



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక ఉత్సవం మహానాడు నిర్వహణకు నెల్లూరు జిల్లా సిద్ధమవుతోంది. కొడవలూరు మండలం చంద్రశేఖర్ పురం లోని ఇఫ్కో కిసాన్ సెజ్ లో మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు జరగనున్న పసుపు పండుగ వేడుకల కోసం బుధవారం ఉదయం 10:22 గంటలకు మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు జిల్లా ఎమ్మెల్యేలు,ఎంఎల్సిలు,టీడీపీ ముఖ్య నేతలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత నెల్లూరులో తొలిసారిగా రాష్ట్ర స్థాయి మహానాడు జరుగుతుండటంతో, దీనిని అత్యంత వైభవంగా, చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు టీడీపీ నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు.?ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు



స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మహానాడు కార్యకర్తలకు ఒక పెద్ద పండుగ లాంటిదన్నారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా



లోకేష్ ఆదేశాల మేరకు 2200 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఇఫ్కో సెజ్ ప్రాంతాన్ని వేదికగా ఎంపిక చేశామని తెలిపారు.దీనివల్ల లక్షలాదిగా తరలివచ్చే అభిమానులకు పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు మూడు రోజుల సభల్లో రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఎన్నో కీలక నిర్ణయాలు తీర్మానాలు చేయబోతున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని నాయకులందరినీ సమన్వయ పరుచుకుంటూ సమిష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని మంత్రి పేర్కొన్నారు.భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కురుగొండ్ల రామకృష్ణ,, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్,మాజీ మంత్రులు రమేష్ రెడ్డి,పరసా రత్నం,మేయర్ సుజాతా అశోక్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్ శివప్రసాద్,రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర్లు రెడ్డి,మాజీ ఎంఎల్సీ లు,పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## హామీ



జీవితం అనేది ఎప్పుడూ
హామీలు, గ్యారంటీలు
ఇవ్వదు
అవకాశాలను మాత్రమే
ఇస్తుంది
అలా వచ్చిన ప్రతి అవకాశాన్ని
అంది పుచ్చుకొని
విజయాలుగా
మలచుకునే బాధ్యత
ఇప్పుడు మనపై ఉంటుంది
ఇందుకు చక్కని ఉదాహరణ
ప్రతి నిత్యం ఉపయోగపడే
మనకు వెలుగునిచ్చే
కరెంటును
మనం గుర్తు తెచ్చుకోవాలి
స్విచ్ వేసిన వెంటనే
ఫ్యాన్ గర గర మంటూ
తిరుగుతుంది
కానీ... స్విచ్ ఆఫ్ చేసిన
వెంటనే
ఫ్యాన్ ఒక్కసారిగా ఆగదు
కదా!
మనిషి కష్టాలు కూడా అంతే
రావడం త్వరగా వస్తాయి
కానీ... కష్టాలు వెళ్ళడానికి
మాత్రం
అప్పటి వరకు తప్పదు
మనిషి ఎంతో ఓపిక
సహనంతో ఎదురు
చూడాలి!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు. చరవాణి : 98661793857